జూబ్లీహిల్స్‌లో శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 26 నుంచి మార్చి 6వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను టీటీడీ ఈవో జె.శ్యామలరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం అంకురార్పణ, బుధవారం ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. మార్చి 2న గరుడ వాహనం, 5న రథోత్సవం, 6న చక్రస్నానం నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయ ఆవరణలో చలువపందిళ్లు ఏర్పాటుచేసి అందంగా రంగవల్లులు తీర్చిదిద్దాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లతో ప్రతిభావంతులకు ప్రోత్సాహం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రతిభ కొలమానంగా అడ్మిషన్ల ప్రక్రియ ఉంటుందని, అర్హులైన ప్రతిభావంతులకు స్కాలర్ షిప్ అందిస్తున్నామని నయంత లీడర్‌షిప్ సభ్యులు ఎయిట్‌రోడ్స్ సంస్థ మాజీ ఫౌండర్ రాజ్ దుగ్గర్ తెలిపారు. టీహబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నయంత ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ రంజన్ బెనర్జీ మాట్లాడుతూ ఏప్రిల్ వరకు దరఖాస్తుల స్వీకరిస్తామని, ఆగస్టు నుంచి పుణేలో ఉన్న తాత్కాలిక యూనివర్సిటీలో తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. వర్సిటీ అడ్మిషన్స్ డీన్ ప్రొఫెసర్ పార్థసారథి మాట్లాడుతూ ప్రతిభావంతులకు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఉంటుందన్నారు.



ఐఐటీహెచ్‌లో కంప్యూటేషనల్ కెమిస్ట్రీ కేంద్రాన్ని ప్రారంభించిన హైడెల్‌బర్గ్ యూనివర్సిటీ-ఐఐటీహెచ్ అధ్యాపక బృందం

హైదరాబాద్‌ను ఫార్మా హబ్‌గా మారుస్తాం

- టీఐఎఫ్ఆర్ డైరెక్టర్ కృష్ణమూర్తి
- ఐఐటీహెచ్‌తో హైడెల్‌బర్గ్ యూనివర్సిటీ భాగస్వామ్యం

కంది, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌ను ఫార్మా హబ్ గా మార్చి, విద్యార్థులకు ఆధునాతన రసాయన విద్యను అందిస్తామని టీఐఎఫ్ఆర్ (టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంట్ అండ్ రీసెర్చ్) హైదరాబాద్ కేంద్ర డైరెక్టర్ కృష్ణమూర్తి అన్నారు. ఇండో-జర్మన్ సహకారంతో కంప్యూటేషనల్ కెమిస్ట్రీపై పరిశోధనలు జరిపేందుకు సోమవారం సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీ హైదరాబాద్‌తో జర్మనీలోని హైడెల్‌బర్గ్ యూనివర్సిటీ భాగస్వామ్యమైంది. రసాయన పరిశోధన, విద్యా మార్పిడి, ఉపాధి, ఆవిష్కరణలు, సాంకేతికత బదిలీ కోసం ఐఐటీహెచ్‌లో ఐదు రోజుల పాటు ప్రత్యేక వర్క్‌షాప్ హబ్‌ను నిర్వహిస్తున్నారు. ఇందుకోసం హైడెల్‌బర్గ్ విశ్వవిద్యాలయ ఇద్దరు ఉపాధ్యక్షుల నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ప్రతినిధి బృందం ఈనెల 28 వరకు ఐఐటీహెచ్‌లో ఉంటూ ఇక్కడి విద్యా విధానాలు, పరిశోధనలపై అధ్యయనం చేయనున్నారు. ద్వైపాక్షిక- బహుపాక్షిక అకాడెమీ-ఇండస్ట్రీ భాగస్వామ్యాలను ప్రోత్సహించడం హబ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఐఐటీహెచ్ అధికారులు వెల్లడించారు. ఆధునిక రసాయన శాస్త్రంలో విద్య, శిక్షణ, క్రాస్-కల్చరల్ లెర్నింగ్‌ను ప్రోత్సహించడం, మాస్టర్స్, గ్రాడ్యుయేట్ స్థాయిలలో దీర్ఘకాలిక ఇండో-జర్మన్ మార్పిడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఒక ముఖ్య చొరవని ఐఐటీహెచ్ డీన్ నరహరిశాస్త్రీ తెలిపారు. రెండు విద్యా సంస్థల మధ్య స్థిరమైన శాస్త్రీయ, సాంకేతిక ఆర్థిక భాగస్వామ్యానికి మార్గం సుగమం చేస్తూ ఈ సహకారాన్ని నడిపించడంలో పరిశ్రమ, ప్రభుత్వ మద్దతు కీలకం ఆయన ఆకాంక్షించారు.

డిజిటల్ అరెస్టు కేసులో తమిళనాడుకు చెందిన ముగ్గురి అరెస్టు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ అరెస్టు పేరుతో డబ్బులు కొల్లగొట్టిన ఓ ముఠా సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు చిక్కింది. ఈ కేసులో ఈ నెల 21న తమిళనాడులోని నమక్కల్‌కు చెందిన గోకుల్ మారుతచాల మూర్తి (24), జాఫర్ షరీఫ్ (23), షారుఖాన్ (30)లను అరెస్ట్ చేశారు. వారి నుంచి మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సైబర్ క్రైం పోలీసుల వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన బాధితుడికి ముఠాలోని ఒకరు ఫోన్ చేసి తాను ఎస్‌బీఐ ప్రతినిధినని చెప్పి.. మీపై యాంటీ మనీలాండరింగ్ కేసు నమోదైందన్నాడు. అదే సమయంలో వాట్సాప్ కాల్ ద్వారా ఫోన్ చేసి ముంబై క్రైం పోలీస్ ఆఫీసర్‌గా మాట్లాడి ఆయనను తీవ్ర భయాందోళనలకు గురి చేశాడు. బాధితుడి ఆధార్ కార్డును మనీలాండరింగ్ కార్యకలాపాలకు వాడుకున్నట్లు తేలిందని బెదిరించారు. ఈ నేపథ్యంలో బాధితుడు వారికి రూ.1,38,60,000 వివిధ బ్యాంకుల నుంచి బదిలీ చేశాడు. ఆ తర్వాత మోసపోయానని గుర్తించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టారు. బాధితుడు బదిలీ చేసిన నగదులో రూ.9.60లక్షలు గోకుల్ మారుతచాల మూర్తికి చెందిన ఫెడరల్ బ్యాంకు అకౌంట్‌కు వెళ్లినట్లు గుర్తించారు. ఈ డబ్బులను రాహుల్ అనే వ్యక్తి బ్యాంకు నుంచి విత్‌డ్రా చేసుకున్నాడు. గోకుల్ తన బ్యాంకు అకౌంట్ వివరాలు, పాస్‌బుక్, ఏటీఎం కార్డు, చెక్‌బుక్‌లను జాఫర్ షరీఫ్, షారుఖాన్‌లకు కమీషన్ మీద ఇచ్చాడు. వీరంతా కలిసి ముఠాగా ఏర్పడి బాధితుడి నుంచి డబ్బులు బదిలీ చేయించుకొన్నారు. ముఠా సభ్యులు వాట్సాప్, టెలిగ్రామ్ యాప్‌లను వాడుతూ తాము పోలీసు అధికారులమని చెప్పి మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు.

లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టు, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో వంచించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి బాలికపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రంగారెడ్డి 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు. పీపీ మంజులాదేవి కథనం ప్రకారం.. కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పులిమామిడికి చెందిన తిమ్మగళ్ల శ్రీనాథ్ (21) ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని ఓ బాలికను నమ్మించాడు. మాయమాటలు చెప్పి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత పెళ్లి చేసుకోకుండా తిరస్కరించడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదుచేసింది. పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండుకు తరలించారు. కేసు పూర్వాపరాలను విచారించిన 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎమ్.వాణి నిందితుడు శ్రీనాథ్‌ను దోషిగా నిర్ధారిస్తూ 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5వేలు జరిమానా విధించారు. బాధితురాలికి రూ.3లక్షల నష్ట పరిహారం చెల్లించాల్సిందిగా తీర్పు వెల్లడించారు.

విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

రాంనగర్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాంచాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరతానని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో 'రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15శాతం నిధులు కేటాయించాలి' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్య రంగ పరిరక్షణకు ఉద్యమించాలని కోరారు. రాజ్యాంగం ద్వారా విద్యా హక్కులను కల్పించకపోతే దళితులు చదువుకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొ. కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మనువాద భావజాలంతో విద్యకు బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఎంవీ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి ఆర్.వెంకట్‌రెడ్డి, బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజులు చెల్లించాలి

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని పీడీఎస్‌యూ జాతీయ నాయకుడు పి.మహేష్ డిమాండ్ చేశారు. సోమవారం మార్క్స్ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ పీడీఎస్‌యూ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగానికి బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.7,500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయలన్నారు.

ఐదు కిలో మీటర్లు.. 3,453 మొక్కలు

కేబీఆర్ పార్క్‌కు మరిన్ని అందాలు

- వాక్ వేను అభివృద్ధి చేస్తున్న అధికారులు
- పిల్లల కోసం క్రీడా ప్రాంగణం.. వాకర్లకు ఓపెన్ జిమ్
- అడుగడుగునా ఆహ్లాదపరిచే వాతావరణం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రకృతి ప్రేమికులు


ఔషధ మొక్కలు


పిల్లల క్రీడా ప్రాంగణం


పంచతత్వ వాకింగ్ ట్రాక్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): వందల ఎకరాల్లో విస్తరించి ఉన్న కేబీఆర్ పార్క్ నగరానికే తలమానికం. పురాతన వృక్షాలు, వేల రకాల మొక్కలతో పచ్చదనం, వన్యప్రాణులతో ఆహ్లాదకరమైన వాతావరణం కేబీఆర్ పార్క్ సొంతం. దీనికి ఆనుకొని ఉన్న వాక్ వేను అదే స్థాయిలో అభివృద్ధి చేసేందుకు జీహెచ్ఎంసీ కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి చేసి నగీషీలు అద్దుతున్నారు. పార్క్ లోపలికి వెళ్లలేని వారు అదే తరహా వాతావరణం ఆస్వాదించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎంతదూరం నడిచారు.. మీ ఆరోగ్య సంరక్షణ ఎలా అనే అంశాలతో కూడిన బోర్డులు పెట్టారు. పిల్లలు ఆడుకునేందుకు, పెద్దలు విశ్రాంతి తీసుకోవడానికి, వాకర్లు జిమ్ చేసుకునేలా సకల సదుపాయాలు సమకూరుస్తున్నారు. కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న ఐదు కిలోమీటర్ల పరిధిలో ప్రతి అర కిలోమీటర్‌కు పెట్టిన బోర్డులు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి.

ఆరోగ్యాన్ని అందించే మొక్కలు

వాక్ వే ఐదు కిలో మీటర్ల పరిధిలో ఉంది. వాకింగ్ పాత్‌కు రెండు వైపులా మొక్కలు నాటారు. ఇప్పటి వరకు 3,453 మొక్కలు నాటారు. ఇందులో ఆరోగ్యాన్ని అందించే మొక్కలకు ప్రాధాన్యత ఇచ్చారు. వేప, గానుగ, తులసి, పీకాక్ ఫ్లవర్, ఎకులిప్టస్, ఇండ్రిక్ష్, గోల్డెన్ షావర్ ట్రీ, తాని, బాహెడ లాంటి మొక్కలకు ప్రాధాన్యత ఇచ్చారు. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో నీడను ఇచ్చే భారీ వృక్షాలను పెంచారు. పంచతత్వ వాక్ పేరిట ఓ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు. ఇసుక, రాళ్లు, సిమెంట్, మట్టి మీద నడిచేలా రూపొందించారు. ఇలా రోజుకు పది నిమిషాలు నడవడం వల్ల ఇమ్యూనిటీ పవర్, కంటి సమస్యలు, గుండె సమస్యలు తగ్గుతాయని అధికారులు చెబుతున్నారు. వైద్య అధికారుల పర్యవేక్షణలో దీన్ని సిద్ధం చేసినట్లు వారు వెల్లడించారు. ఇక వాకింగ్ పూర్తి చేసిన వారికోసం ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో కసరత్తు కోసం అన్ని పరికరాలను అందుబాటులో ఉంచారు. విశ్రాంతి కోరుకునే వారి కోసం బెంచీలు ఉన్నాయి. వాకింగ్ పాత్‌లో మట్టి తప్పితే రాళ్లు, కంకర ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

ఎటు చూసినా ప్రకృతి సౌందర్యం

వాకింగ్ పాత్ వేలో ఎటు చూసినా ప్రకృతి సౌందర్యం ఉట్టిపడేలా జాగ్రత్తలు తీసుకున్నారు. కొన్ని చోట్ల పక్షులు నివాసం ఏర్పర్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇక్కడ ప్రతి నిత్యం పక్షుల కిలకిల రావాలు వినిపిస్తాయి. పాత్ వేలో సహజంగా ఏర్పడ్డ కొండల చుట్టూ లాన్ ఏర్పాటు చేశారు. దీంతో ఇక్కడ కూర్చునేందుకు ప్రకృతి ప్రేమికులు అమితాసక్తి కనబరుస్తున్నారు.

పచ్చదనానికి ప్రాధాన్యం ఇస్తున్నాం

కేబీఆర్ పార్క్ సహజ అందాలు తగ్గకుండా వాకింగ్ పాత్ వేను అభివృద్ధి చేస్తున్నాం. సహజ వనరులను కాపాడుకుంటూ ఎక్కడా పచ్చదనం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వాకర్లు, సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. కొన్ని చోట్ల థీమ్ నమూనాలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. పార్క్ అందాలు పెంచేందుకు ప్రధాన గేటు వద్ద రంగురంగుల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశాం.

- వెంకటయ్య, హార్టికల్చర్ అధికారి

మార్చి 2న ఎండోమెట్రియోసిస్‌పై అవగాహన రన్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ తదితరులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ అన్నారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎండోమెట్రియోసిస్ వ్యాధిపై అవగాహనకు మార్చి 2న జలవిహార్ నెక్లెస్ రోడ్డులో నిర్వహించనున్న రెండో ఎడిషన్ ఎల్లో రిబ్బన్ 10కె, 5కె, 3కె రన్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వీమీ బింద్రా మాట్లాడుతూ.. ఎండోమెట్రియోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సగటున పది మందిలో ఒకరు ఈ వ్యాధితో బాధపడుతున్నారని, దేశంలో సుమారు 4.2 కోట్ల మంది మహిళలు ఈ వ్యాధి బారిన పడ్డారన్నారు. రన్‌లో పాల్గొనాలనుకునే వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ శ్వేతారెడ్డి, డాక్టర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్సీ అభ్యర్థి పురుషోత్తంరెడ్డి



మేనిఫెస్టోను విడుదల చేస్తున్న విజయ్‌కుమార్ తదితరులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావేత్త పురుషోత్తంరెడ్డి తలకోల అన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే శాసనమండలిలో ఉపాధ్యాయుల సమస్యలను లేవనెత్తడమే కాకుండా తెలంగాణ విద్యా వ్యవస్థను దేశంలోనే నంబర్ 1గా చేసేలా కృషి చేస్తానన్నారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మేధావులు, విద్యావేత్తల సహకారంతో ఆయన రూపొందించిన టీచర్స్-2030 ఎన్నికల మేనిఫెస్టోను వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ యూనియన్ మాజీ కార్యదర్శి విజయ్ కుమార్, విద్యావేత్తలు డాక్టర్ ఈ.రాజిరెడ్డి, ప్రొఫెసర్ రేఖారావు, మారం భిక్షంరెడ్డి, ఏచూరి భాస్కర్, రుద్ర రాజేశంలతో కలిసి ఆవిష్కరించారు. ఇప్పటి వరకు ఏ అభ్యర్థి కూడా తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయలేదని, తనను గెలిపిస్తే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఆరు సంవత్సరాల వ్యవధిలో నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, మేధావులు ఆయనకు మద్దతు ప్రకటించి గెలిపించాలని కోరారు.

కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోవద్దు

- సంగీత దర్శకుడు మణిశర్మ


విద్యార్థులకు పరీక్ష కిట్‌లు అందజేస్తున్న మణిశర్మ

బంజారాహిల్స్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోవడం, ఆనందంగా ఉన్నప్పుడు పొంగిపోవడం చేయకూడదని, ప్రతి ఒక్కరూ స్థితప్రజ్ఞత అలవాటు చేసుకోవాలని ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ అన్నారు. సోమవారం ఫిలింనగర్‌లోని గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఫైవ్ ఫింగర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మణిశర్మ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదవడంతో పాటు ఎంచుకున్న లక్ష్యాలను ఛేదిస్తూ ముందుకు సాగాలన్నారు. తమ ప్రయాణంలో ఒక్కోసారి ఓటమి ఎదురైనా నిరుత్సాహపడకుండా మళ్లీమళ్లీ ప్రయత్నించి విజయం సాధించాలని సూచించారు. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులతో పాటు గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పేద విద్యార్థుల కోసం ఫైవ్ ఫింగర్స్ సంస్థ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఫిలింనగర్‌లోని వివిధ పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులకు స్టేషనరీ వస్తువులను అందజేశారు.


వేడుకలకు హాజరైన శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు

ముగిసిన మల్లన్న కల్యాణ మహోత్సవాలు

బోరబండ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): బోరబండ సైట్-2లో మల్లన్నస్వామి 17వ కల్యాణ మహోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ వేడుకలకు కట్టెల శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ మానుక మహేష్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కట్టెల శ్రీనివాస్ యాదవ్‌ను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు.

క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న యువకుడి అరెస్ట్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ పెడుతున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇందిరానగర్ దుర్గాబార్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ జరుగుతుందని పోలీసులకు సమాచారం అందడంతో ఎస్ఐ రాంబాబు ఆదివారం తన సిబ్బందితో దాడి చేసి ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అతను మొబైల్ ఫోన్‌లో ఆన్‌లైన్ ద్వారా క్రికెట్ బెట్టింగ్‌కు పెడుతున్నట్లు తేలింది. నిందితుడు రేగటి కిరణ్ కుమార్‌పై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్ సింగ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు 11కేవీ ఎర్రగడ్డ లక్ష్మి కాంప్లెక్స్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు 11కేవీ సీతారామయ్య టవర్స్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు 11కేవీ న్యూ శాస్త్రి నగర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు 11కేవీ భరత్‌నగర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగి అత్మహత్య

బౌద్ధనగర్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ఓ ప్రభుత్వ ఉద్యోగి గొంతు కోసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అనుదీప్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతాఫల్‌మండి మేడిబావికి చెందిన ఎస్.నర్సింగరావు అలియాస్ రాజు(55) ఘట్‌కేసర్‌లోని పవర్ గ్రిడ్‌లో చీఫ్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈయనకు భార్య శ్రీలత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆయన సోమవారం ఉదయం బాత్రూమ్‌లోకి వెళ్లి బ్లేడ్‌తో గొంతుకోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంతకూ బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు వారి సాయంతో తలుపులు పగులగొట్టి చూడగా నర్సింగరావు రక్తపుమడుగులో పడి ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించి నర్సింగరావు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్ సీఎస్ రెడ్డి, అధికారులు

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేత

బోరబండ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్‌కు చెందిన 86 మంది లబ్ధిదారులకు కార్పొరేటర్ సీఎస్ రెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఖైరతాబాద్ మండల కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర నాయకురాలు హబీబా సుల్తానా పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): దేవాదాయ శాఖ పరిధిలో లేని కొన్ని దేవాలయాలు కనీస సౌకర్యాలు లేకుండా ఉన్నాయని, ఆయా ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.రాములు నాయక్ కోరారు. సోమవారం ఎర్రగడ్డ కోహినూర్ మహాలక్ష్మి గ్లాస్ ఫ్యాక్టరీ వద్ద గల నల్లపోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయక, నవగ్రహాలు, నాగదేవత, శ్రీకృష్ణ విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ గంటా మల్లేష్ మాట్లాడుతూ.. దేవాలయాన్ని దాతల సహాయంతో, తమ సొంత ఖర్చులతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడిదల సుధాకర్, గంటా శ్రీనివాస్, డి.రామచందర్, డాక్టర్ రవీందర్, రామ్‌కుమార్, జడల నర్సింగ్‌రావు, రాజేష్ సాహూ, ఎం.బాలయ్య పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న నర్సింగ్ క్లాత్ ఎంపోరియం నిర్వాహకులు

హరే కృష్ణ హెరిటేజ్ ప్రాజెక్ట్‌కు రూ.17 లక్షల విరాళం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెరిటేజ్ ప్రాజెక్టుకు నర్సింగ్ క్లాత్ ఎంపోరియం 17 లక్షల రూపాయల విరాళం ప్రకటించింది. ఈ చెక్కును బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో ఎంపోరియం నిర్వాహకులు సంజయ్ సింఘానియా, రవికాంత్ సింఘానియా మూవ్‌మెంట్ అధ్యక్షుడు సత్య గౌరచంద్రదాసకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సత్య గౌరచంద్రదాస మాట్లాడుతూ.. సాంప్రదాయం, సంస్కృతికి చిహ్నంగా ఏర్పాటు చేసిన హెరిటేజ్ టవర్ కోసం నర్సింగ్ క్లాత్ ఎంపోరియం దశల వారీగా రూ.42 లక్షలు అందజేసినట్లు తెలిపారు.

మధురానగర్‌లో స్వల్ప అగ్నిప్రమాదం

బోరబండ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో ప్రమాదశాత్తు మంటలు అంటుకొని తలుపు చెక్కలు కాలిపోయాయి. స్థానికులు గమనించి అగ్నిమాక సిబ్బందికి సమాచారం అందించగా వారు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. సంఘటన స్థలాన్ని కార్పొరేటర్ సీఎస్ రెడ్డి పరిశీలించి స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

కుటుంబ కలహాలతో ఇద్దరు ఆత్మహత్య


మనీష్(ఫైల్)

బోరబండ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇందిరానగర్, ఫేజ్-1 కు చెందిన మనీష్ (22) డిగ్రీ పూర్తి చేసి ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. తల్లిదండ్రులతో గొడవ జరగడంతో మనస్తాపానికి గురైన మనీష్ ఇంట్లో ఎవరూ లేనిసమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

టి.అంజయ్య నగర్‌లో..

ఎస్‌పీఆర్ హిల్స్ టి.అంజయ్య నగర్‌కు చెందిన కంచన కుమారి (18) హౌస్ కీపింగ్ పనిచేస్తుంది. ఉదయం పనికి వెళ్లి వచ్చిన ఆమె సాయంత్రం ఇంటికి వచ్చిన భర్తతో గొడవ పడింది. అనంతరం భర్త బయటికి వెళ్లడంతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు



జోహన్నెస్ గూటెన్ బర్గ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని కుర్మ బస్తీలో మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రింటర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన బీపీ పరీక్ష చేయించుకోగా నార్మల్ ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు అధికంగా నివసించే బస్తీల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఏడాది ప్రింటర్స్ డే సందర్భంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్న మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మక్తాల జలందర్ గౌడ్, ఇతర సభ్యులను ఆయన అభినందించారు. ఈ శిబిరాన్ని దాదాపు 200మంది సద్వినియోగం చేసుకున్నారని, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గౌతం, రాకేష్ గౌడ్, మీనల్ చంద్ర, సునీల్, రేయన్, రాజశేఖర్, సేచరిత, మహంకాళి పోలీస్ ఇన్‌స్పెక్టర్ పరశురామ్, మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, మహంకాళి ఆలయ మాజీ ధర్మకర్తలు కొశికే కిషోర్, దౌల్తాబాద్ రాజేందర్, చంద్ర ప్రకాష్, నాయకులు నాగులు, పబ్బ ప్రకాష్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, సభ్యులు ప్రసన్న, హరికుమార్, శ్రవణ్, మహేష్, శివ కుమార్, వేణు, పూర్ణ చందర్, అభిలాష్, బస్తీవాసులు మల్లికార్జున్, హర్షత్, శౌర్యానంద్, భాను చందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

రాంనగర్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాంచాలని, సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతానిని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో 'రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15శాతం నిధులు కేటాయించాలని' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్య పరిరక్షణకు ఉద్యమించాలని కోరారు. రాజ్యాంగం ద్వారా విద్యా హక్కులను కల్పించకపోతే దళితులు చదువుకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, మనువాద భావజాలాల వల్ల విద్యకు బడ్జెట్ కేటాయింపులో అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఎంవీ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి ఆర్ వెంకట్‌రెడ్డి, బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 15 శాతం నిధులు కేటాయించాలన్నారు. బడ్జెట్ కేవలం 7 శాతం నిధులు కేటాయించి అన్యాయం చేశారన్నారు.

పెండింగ్ ఫీజులు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి: పీడీఎస్‌యూ

పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను విడుదల చేయలని పీడీఎస్‌యూ జాతీయ నాయకుడు పి. మహేష్ డిమాండ్ చేశారు. సోమవారం మార్క్స్ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ పీడీఎస్‌యూ కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.7,500 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు వెంటనే విడుదల చేయలన్నారు. సమావేశంలో పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నవీన్, శ్రీనివాస్, నాయకులు ఆసిఫ్, మౌనిక, గౌతమ్, జాన్సి, జాహ్నవి, రహీం తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

హైదరాబాద్‌సిటీ, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 26 నుంచి మార్చి 6వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహోత్సవాల ఏర్పాట్లను టీటీడీ ఈవో జె.శ్యామలరావు సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ మంగళవారం అంకురార్పణ, బుధవారం ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. మార్చి 2న గరుడ వాహనం, 5న రథోత్సవం, 6న చక్రస్నానం నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయ ఆవరణలో చలువపందిళ్ల ఏర్పాటుచేసి అందంగా రంగవల్లులు తీర్చిదిద్దాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లతో ప్రతిభావంతులకు ప్రోత్సాహం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రతిభ కొలమానంగా అడ్మిషన్ల ప్రక్రియ ఉంటుందని, అర్హులైన ప్రతిభావంతులకు స్కాలర్ షిప్ అందిస్తున్నామని నయంత లీడర్‌షిప్ సభ్యులు ఎయిట్‌రోడ్స్ సంస్థ మాజీ ఫౌండర్ రాజ్ దుగ్గర్ తెలిపారు. టీహబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నయంత ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ రంజన్ బెనర్జీ మాట్లాడుతూ ఏప్రిల్ వరకు దరఖాస్తుల స్వీకరిస్తామని, ఆగస్టు నుంచి పుణేలో ఉన్న తాత్కాలిక యూనివర్సిటీలో తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. వర్సిటీ అడ్మిషన్స్ డీన్ ప్రొఫెసర్ పార్థసారథి మాట్లాడుతూ ప్రతిభావంతులకు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఉంటుందన్నారు.



ఐఐటీహెచ్‌లో కంప్యూటేషనల్ కేమిస్ట్రీ కేంద్రాన్ని ప్రారంభించిన హైడెల్‌బర్గ్ యూనివర్సిటీ-ఐఐటీహెచ్ అధ్యాపక బృందం

హైదరాబాద్‌ను ఫార్మా హబ్‌గా మారుస్తాం

- టీఐఎఫ్‌ఆర్ డైరెక్టర్ కృష్ణమూర్తి
- ఐఐటీహెచ్‌తో హైడెల్‌బర్గ్ యూనివర్సిటీ భాగస్వామ్యం

కంది, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌ను ఫార్మా హబ్ గా మార్చి, విద్యార్థులకు ఆధునాతన రసాయన విద్యను అందిస్తామని టీఐఎఫ్‌ఆర్ (టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంట్ అండ్ రీసెర్చ్) హైదరాబాద్ కేంద్ర డైరెక్టర్ కృష్ణమూర్తి అన్నారు. ఇండో-జర్మన్ సహకారంతో కంప్యూటేషనల్ కెమిస్ట్రీపై పరిశోధనలు జరిపేందుకు సోమవారం సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీ హైదరాబాద్‌తో జర్మనీలోని హైడెల్‌బర్గ్ యూనివర్సిటీ భాగస్వామ్యమైంది. రసాయన పరిశోధన, విద్యా మార్పిడి, ఉపాధి, ఆవిష్కరణలు, సాంకేతికత బదిలీ కోసం ఐఐటీహెచ్‌లో ఐదు రోజుల పాటు ప్రత్యేక వర్క్‌షాప్ హబ్‌ను నిర్వహిస్తున్నారు. ఇందుకోసం హైడెల్‌బర్గ్ విశ్వవిద్యాలయ ఇద్దరు ఉపాధ్యక్షుల నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ప్రతినిధి బృందం ఈనెల 28 వరకు ఐఐటీహెచ్‌లో ఉంటూ ఇక్కడి విద్యా విధానాలు, పరిశోధనలపై అధ్యయనం చేయనున్నారు. ద్వైపాక్షిక- బహుపాక్షిక అకాడెమీ-ఇండస్ట్రీ భాగస్వామ్యాలను ప్రోత్సహించడం హబ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఐఐటీహెచ్ అధికారులు వెల్లడించారు. ఆధునిక రసాయన శాస్త్రంలో విద్య, శిక్షణ, క్రాస్-కల్చరల్ లెర్నింగ్‌ను ప్రోత్సహించడం, మాస్టర్స్, గ్రాడ్యుయేట్ స్థాయిలలో దీర్ఘకాలిక ఇండో-జర్మన్ మార్పిడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఒక ముఖ్య చొరవని ఐఐటీహెచ్ డీన్ నరహరిశాస్త్రీ తెలిపారు. రెండు విద్యా సంస్థల మధ్య స్థిరమైన శాస్త్రీయ, సాంకేతిక ఆర్థిక భాగస్వామ్యానికి మార్గం సుగమం చేస్తూ ఈ సహకారాన్ని నడిపించడంలో పరిశ్రమ, ప్రభుత్వ మద్దతు కీలకం ఆయన ఆకాంక్షించారు.

విద్యార్థి దశలోనే చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న ఏసీపీ సర్దార్ సింగ్

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలోనే చదువుకు ప్రాధాన్యమిచ్చి బుద్ధిగా చదువుకోవాలని మహంకాళి ఏసీపీ సర్దార్ సింగ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం సికింద్రాబాద్ కళాసీగూడలోని ప్రభుత్వ ఉన్న పాఠశాలలో ఆయన ఈవ్ టీజింగ్, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్ డ్రగ్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవితాన్ని ఎంజాయ్ చేయడానికి ముందు ఎంతో సమయం ఉందని, విద్యార్థి దశలో చదువుకు ప్రాధాన్యమిస్తూ, పరీక్షలు సమీపిస్తున్న సందర్భంగా విలువైన సమయాన్ని వృథా చేయకూడదన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ పరశురామ్, ఎస్ఐ ఎండీ గౌస్, ఏఎస్ఐ షరీఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకూబ్‌చారీ, టీచర్లు శైలెందర్, భూపాల్, రమేష్ గౌడ్, రామకృష్ణ, విజయలక్ష్మి, అరుణ, ఎడీనా, కే.అరుణ, జ్యోతి, అర్చన పాల్గొన్నారు.

ఈశ్వరీబాయి సేవలు చిరస్మరణీయం



ఈశ్వరీబాయి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గీతారెడ్డి

మారేడుపల్లి, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మహిళల అభ్యున్నతికి దివంగత నేత ఈశ్వరీబాయి అసెంబ్లీలో గళమెత్తి హక్కుల సాధన కోసం పోరాడిన మహనీయురాలి సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి డాక్టర్ జే.గీతారెడ్డి కొనియాడారు. జె.ఈశ్వరీబాయి వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం, ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వేడుకలకు డాక్టర్ జె.గీతారెడ్డి హాజరై మారేడుపల్లి సేయింట్ జాన్స్ చౌరస్తాలోని ఈశ్వరీ బాయి విగ్రహానికి ఆమె పూలమాలల వేసి నివాళులర్పించారు. దళితసంఘం ప్రతినిధులతో పాటు అభిమానులు ఆమె చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రా రెడ్డి, మేఘనా రెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు జీ.బి. రాజు, మహేష్ బాబు, చెన్నయ్య, శంకర్, దయానందరావు, శ్రీరాములు, గీతారెడ్డి నర్సింగ్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణం



సదర్ బజార్ మహంకాళి ఆలయంలో సోమవారం శివ పార్వతుల కల్యాణం కనుల పండువగా జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాల్‌రాజ్, వినోద్, శ్రీధర్, సాయిబాబ, వేణు, గాంధీ, సతీష్ పాల్గొన్నారు.

- తిరుమలగిరి ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి)

వంగపల్లి శ్రీనివాస్‌కు డాక్టరేట్



తార్నాక, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండురుకు చెందిన వంగపల్లి శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ఓయూలోని సోషియాలజీ విభాగం నుంచి ప్రొ. సునంద పాండే పర్యవేక్షణలో సోషల్ మొబిలిటీ ఆఫ్ ఫిషింగ్ కమ్యూనిటీస్ ఏ సోషలాజికల్ స్టడీ ఆన్ ట్రెడిషనల్ ఫిషరీస్ ఇన్ మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను డాక్టరేట్‌ను పొందినట్టు సోమవారం ఆయన తెలిపారు. తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్లకు, పరిశోధనా విద్యార్థులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ పొలిటికల్ జేఏసీ పారిశ్రామిక విభాగం ఏర్పాటు



దామోదరచారికి నియామకపత్రం ఇస్తున్న యుగేందర్‌గౌడ్

బర్కత్‌పుర, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): బీసీ పారిశ్రామికవేత్తలను ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు బీసీ పొలిటికల్ జేఏసీ పారిశ్రామిక విభాగం ఏర్పాటు చేసినట్లు జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ తెలిపారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పారిశ్రామిక విభాగం అధ్యక్షుడిగా దామోదరచారిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, రిజర్వేషన్లను బీసీ పారిశ్రామికవేత్తలకు కల్పించాలని కోరారు. బీసీ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానికసంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు యాదయ్య యాదవ్, విద్యాసాగర్, హీరాలాల్, కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 2న ఎండోమెట్రియోసిస్‌పై అవగాహన రన్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ తదితరులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ అన్నారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎండోమెట్రియోసిస్ వ్యాధిపై అవగాహనకు మార్చి 2న జలవిహార్ నెక్లెస్ రోడ్డులో నిర్వహించనున్న రెండో ఎడిషన్ ఎల్లో రిబ్బన్ 10కే, 5కే, 3కే రన్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ విమీ బింద్రా మాట్లాడుతూ.. ఎండోమెట్రియోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సగటున పది మందిలో ఒకరు ఈ వ్యాధితో బాధపడుతున్నారని, దేశంలో సుమారు 4.2 కోట్ల మంది మహిళలు ఈ వ్యాధి బారిన పడ్డారన్నారు. రన్‌లో పాల్గొనాలనుకునే వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ శ్వేతారెడ్డి, డాక్టర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్సీ అభ్యర్థి పురుషోత్తంరెడ్డి



మేనిఫెస్టోను విడుదల చేస్తున్న విజయ్ కుమార్ తదితరులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావేత్త పురుషోత్తంరెడ్డి తలకోల అన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే శాసనమండలిలో ఉపాధ్యాయుల సమస్యలను లేవనెత్తడమే కాకుండా తెలంగాణ విద్యా వ్యవస్థను దేశంలోనే నంబర్ 1గా చేసేలా కృషి చేస్తనన్నారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మేధావులు, విద్యావేత్తల సహకారంతో ఆయన రూపొందించిన టీచర్స్-2030 ఎన్నికల మేనిఫెస్టోను వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ యూనియన్ మాజీ కార్యదర్శి విజయ్ కుమార్, విద్యావేత్తలు డాక్టర్ ఈ.రాజిరెడ్డి, ప్రొఫెసర్ రేఖారావు, మారం బిక్షంరెడ్డి, ఏచూరి భాస్కర్, రుద్ర రాజేశంలతో కలిసి ఆవిష్కరించారు. ఇప్పటి వరకు ఏ అభ్యర్థి కూడా తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయలేదని, తనను గెలిపిస్తే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఆరు సంవత్సరాల వ్యవధిలో నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, మేధావులు ఆయనకు మద్దతు ప్రకటించి గెలిపించాలని కోరారు.

కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోవద్దు

- సంగీత దర్శకుడు మణిశర్మ



విద్యార్థులకు పరీక్ష కిట్‌లు అందజేస్తున్న మణిశర్మ

బంజారాహిల్స్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోవడం, ఆనందంగా ఉన్నప్పుడు పొంగిపోవడం చేయకూడదని, ప్రతి ఒక్కరూ స్థితప్రజ్ఞత అలవాటు చేసుకోవాలని ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ అన్నారు. సోమవారం ఫిలింనగర్‌లోని గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఫైవ్ ఫింగర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మణిశర్మ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదవడంతో పాటు ఎంచుకున్న లక్ష్యాలను ఛేదిస్తూ ముందుకు సాగాలన్నారు. తమ ప్రయాణంలో ఒక్కోసారి ఓటమి ఎదురైనా నిరుత్సాహపడకుండా మళ్లీమళ్లీ ప్రయత్నించి విజయం సాధించాలని సూచించారు. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులతో పాటు గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పేద విద్యార్థుల కోసం ఫైవ్ ఫింగర్స్ సంస్థ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఫిలింనగర్‌లోని వివిధ పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులకు స్టేషనరీ వస్తువులను అందజేశారు.

ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య



నర్సింగరావు (ఫైల్)

బౌద్ధనగర్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ఓ ప్రభుత్వ ఉద్యోగి గొంతుకోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన సోమవారం చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అనుదీప్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతాఫల్‌మండి మేడిబావికి చెందిన ఎస్.నర్సింగరావు అలియాస్ రాజు(55) ఘట్‌కేసర్‌లో పవర్ గ్రిడ్‌లో చీఫ్ మేనేజర్. ఈయనకు భార్య శ్రీలత, ఇద్దరు కుతుళ్లు ఉన్నారు. కుటుంబకలహాలు, ఆస్తితగాదాలతో కొంత కాలంగా నర్సింగరావు మానసికంగా కుంగిపోయాడు. దీంతో రెండు సార్లు ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబసభ్యులు గమనించి సకాలంలో ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలను కాపాడారు. కానీ, సోమవారం ఉదయం 6:30 గంటల సమయంలో బాత్రూమ్‌లోకి వెళ్లి బ్లేడ్‌తో గొంతుకోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బాత్రూమ్ నుంచి ఎంతకూ బయటకు రాకపోవడంతో కుటుంబసభ్యులు ఇరుగుపొరుగు వారి సాయంతో తలుపులు పగులగొట్టి చూడగా, నర్సింగరావు రక్తపుమడుగులో పడి ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించి నర్సింగరావు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. సంఘటనా స్థలాన్ని ఈస్ట్‌జోన్ అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ జైపాల్‌రెడ్డి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని అదనపు డీసీపీ నర్సయ్య తెలిపారు.

మానసిక వ్యథతో యువతి..

మదీన, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఓ యువతి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బహదూర్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిషన్ బాగ్ అసద్ బాబానగర్‌కు చెందిన ఖాజా మున్నా కుమార్తె ఖతీజా(22)కు ఏడాది కిందట ఆసిఫ్‌తో నిశ్చితార్థం జరిగింది. తలిదండ్రుల ఆర్థిక పరిస్థితి బాలేకపోవడంతో పెళ్లి వాయిదా పడుతోంది. తలిదండ్రుల పేదరికం పెళ్లికి ఆటంకం కలుగుతుండడంతో మానసిక వేదనకు గురైంది. ఆదివారం రాత్రి తండ్రి పని నుంచి ఇంకా రాలేదు. తల్లి ఏదో పని మీద బయటకు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలిసిన బహదూర్‌పురా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న యువకుడి అరెస్ట్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ పెడుతున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇందిరానగర్ దుర్గాబార్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ జరుగుతుందని పోలీసులకు సమాచారం అందడంతో ఎస్ఐ రాంబాబు ఆదివారం తన సిబ్బందితో దాడి చేసి ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అతను మొబైల్ ఫోన్‌లో ఆన్‌లైన్ ద్వారా క్రికెట్ బెట్టింగ్‌కు పెడుతున్నట్లు తేలింది. నిందితుడు రేగటి కిరణ్‌కుమార్‌పై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.

డిజిటల్ అరెస్టు కేసులో తమిళనాడుకు చెందిన ముగ్గురి అరెస్టు

- బాధితుడి నుంచి రూ.1.38 కోట్లు బదిలీ చేయించుకున్న ముఠా

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ అరెస్టు పేరుతో డబ్బులు కొల్లగొట్టిన ఓ ముఠా సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు చిక్కింది. ఈ కేసులో ఈ నెల 21న తమిళనాడులోని నమక్కల్‌కు చెందిన గోకుల్ మారుతచాల మూర్తి (24), జాఫర్ షరీఫ్ (23), షారుఖాన్ (30)లను అరెస్ట్ చేశారు. వారి నుంచి మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సైబర్ క్రైం పోలీసుల వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన బాధితుడికి ముఠాలోని ఒకరు ఫోన్ చేసి తాను ఎస్‌బీఐ ప్రతినిధినని చెప్పి.. మీపై యాంటీ మనీలాండరింగ్ కేసు నమోదైందన్నాడు. అదే సమయంలో వాట్సాప్ కాల్ ద్వారా ఫోన్ చేసి ముంబై క్రైం పోలీస్ ఆఫీసర్‌గా మాట్లాడి ఆయనను తీవ్ర భయాందోళనలకు గురి చేశాడు. బాధితుడి ఆధార్ కార్డును మనీలాండరింగ్ కార్యకలాపాలకు వాడుకున్నట్లు తేలిందని బెదిరించారు. ఈ నేపథ్యంలో బాధితుడు వారికి రూ.1,38,60,000 వివిధ బ్యాంకుల నుంచి బదిలీ చేశాడు. ఆ తర్వాత మోసపోయానని గుర్తించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టారు. బాధితుడు బదిలీ చేసిన నగదులో రూ.9.60లక్షలు గోకుల్ మారుతచాల మూర్తికి చెందిన ఫెడరల్ బ్యాంకు అకౌంట్‌కు వెళ్లినట్టు గుర్తించారు. ఈ డబ్బులను రాహుల్ అనే వ్యక్తి బ్యాంకు నుంచి విత్‌డ్రా చేసుకున్నాడు. గోకుల్ తన బ్యాంకు అకౌంట్ వివరాలు, పాస్‌బుక్, ఏటీఎం కార్డు, చెక్‌బుక్‌లను జాఫర్ షరీఫ్, షారుఖాన్‌లకు కమీషన్ మీద ఇచ్చాడు. వీరంతా కలిసి ముఠాగా ఏర్పడి బాధితుడి నుంచి డబ్బులు బదిలీ చేయించుకొన్నారు. ముఠా సభ్యులు వాట్సాప్, టెలిగ్రామ్ యాప్‌లను వాడుతూ తాము పోలీసు అధికారులమని చెప్పి మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు.

లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టు, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో వంచించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి బాలికపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రంగారెడ్డి 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు. పీపీ మంజులాదేవి కథనం ప్రకారం.. కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పులిమామిడికి చెందిన తిమ్మగళ్ల శ్రీనాథ్ (21) ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని ఓ బాలికను నమ్మించాడు. మాయమాటలు చెప్పి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత పెళ్లి చేసుకోకుండా తిరస్కరించడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదుచేసింది. పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండుకు తరలించారు. కేసు పూర్వాపరాలను విచారించిన 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎమ్.వాణి నిందితుడు శ్రీనాథ్‌ను దోషిగా నిర్ధారిస్తూ 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5వేలు జరిమానా విధించారు. బాధితురాలికి రూ.3లక్షల నష్ట పరిహారం చెల్లించాల్సిందిగా తీర్పు వెల్లడించారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం



శ్రీజ

హయత్‌నగర్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దఅంబర్‌పేట్ సాయినగర్‌కాలనీలో నివాసం ఉండే పిన్నపురాల శ్రీజ(23) ఇంటర్ చదివి ఇంట్లో ఖాళీగా ఉంట్లోంది. పని నిమిత్తం తల్లిదండ్రులు బయటకెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి శ్రీజ సోమవారం ఉదయం బయటకు వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుం బ సభ్యులు తెలిసిన వారు, బంధువుల వద్ద విచారించినా ఫలితం లేకపోవడంతో సోమవారం శ్రీజ తల్లి లక్ష్మి హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మలక్‌పేట మార్కెట్‌లో వ్యక్తి..



బాలాజీ

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మార్కెట్‌లో కూలీ పని కోసం ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి ఇంతవరకు తిరిగి రాలేదంటూ అతని కుటుంబీకులు మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం మలక్‌పేట గాంధీనగర్ నివాసి వి.బాలాజీ(50) మలక్‌పేట మార్కెట్‌లో కూలీగా పనిచేస్తున్నాడు. ఈనెల 21న మార్కెట్‌లో కూలీ పని కోసం వెళ్లి తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వెతికారు. ఆచూకీ తెలియకపోవడంతో అతని కుటుంబ సభ్యులు మలక్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ నవీన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కార్యకర్తలే బీజేపీకి బలం : ఎంపీ లక్ష్మణ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): బీజేపీకి కార్యకర్తలే బలమని ఆ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఇటీవల అస్వస్థతకు గురైన బీజేపీ యువనేత దోసేటి సత్యంను జవహర్‌నగర్‌లోని ఆయన నివాసంలో డా. లక్ష్మణ్‌తో పాటు బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్, బీజేపీ సికింద్రాబాద్ జిల్లా జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్ పరామర్శించారు. ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ సభ్యత్వం బీజేపీకే ఉందన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.